CIVIL SERVICES (MAIN) EXAM-2022

CRNA-F-TLG

తెలుగు / TELUGU

పేపరు I / Paper I

(సాహిత్యం) / (LITERATURE)

నిర్ణీత సమయం : **మూడు** గంటలు *Time Allowed : **Three** Hours*	గరిష్ఠ మార్కులు : **250** *Maximum Marks : **250***

ప్రశ్నపత్రం నిర్దిష్ట సూచనలు

ప్రశ్నలకు సమాధానాలు రాయడానికి ముందు దయ చేసి క్రింద పేర్కొన్న ప్రతి సూచనను జాగ్రత్తగా చదవండి :

ఇక్కడ **ఎనిమిది** ప్రశ్నలను **రెండు భాగాలుగా** విభజించడమయ్యింది.

అభ్యర్థి మొత్తం మీద **ఐదు** ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వవలసి ఉంటుంది.

ఒకటి, ఐదు ప్రశ్నలు తప్పనిసరి. మిగిలిన వాటిలో ఏ **మూడింటి**కైనా ప్రతి భాగంనుండి కనీసం **ఒక** ప్రశ్నను ఎంపిక చేసుకొని రాయాలి.

ప్రతి ప్రశ్నకు లేదా ప్రశ్నలోని విభాగానికి కేటాయించిన మార్కులు ఆ ప్రశ్న పక్కనే సూచించడమయ్యింది.

సమాధానాలు తప్పనిసరిగా **తెలుగులోనే (తెలుగు లిపిలోనే)** రాయాలి.

ప్రశ్నలలో సూచింపబడిన పదపరిమితిని పాటించాలి.

వరుస క్రమంలో రాసిన ప్రశ్నలే పరిగణనలోకి వస్తాయి. కొట్టివేయకపోతే పాక్షికంగా రాసిన సమాధానాలు కూడ పరిగణనలోకి వస్తాయి. ప్రశ్న–జవాబు లఘు పత్రంలో ఖాళీగా విడిచి పెట్టిన ఏ ఒక్క పుటనుగానీ, పుటలోని కొంత భాగాన్నిగానీ తప్పనిసరిగా కొట్టివేయాలి.

Question Paper Specific Instructions

Please read each of the following instructions carefully before attempting questions :

*There are **EIGHT** questions divided in **TWO SECTIONS**.*

*Candidate has to attempt **FIVE** questions in all.*

*Questions no. **1** and **5** are compulsory and out of the remaining, any **THREE** are to be attempted choosing at least **ONE** question from each section.*

The number of marks carried by a question / part is indicated against it.

*Answers must be written in **TELUGU (Telugu script)**.*

Word limit in questions, wherever specified, should be adhered to.

Attempts of questions shall be counted in sequential order. Unless struck off, attempt of a question shall be counted even if attempted partly. Any page or portion of the page left blank in the Question-cum-Answer Booklet must be clearly struck off.

Optional Province · optionalprovince.com

SECTION A

Q1. క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానం రాయండి. సమాధానం 150 పదాలకు మించరాదు : *10×5=50*

(a) ద్రావిడ భాషల్లో తెలుగు విశిష్టతను తెలపండి. *10*

(b) తెలుగు, తెనుగు పదాలు రూపాంతరాలా ? పర్యాయ పదాలా ? వివరించండి. *10*

(c) తెలుగు భాషలోని ధ్వని పరిణామాన్ని తెలియజేయండి. *10*

(d) తెలుగు భాష ఆధునికీకరణకు సాహిత్యేతర మాలు ఎలా దోహదం చేశాయో వివేచించండి. *10*

(e) తెలుగు భాషలోని ఆదా నాలను గురించి వివరించండి. *10*

Q2. (a) తెలుగు వ్యావహారిక భాష పరిణామాలను సోదాహరణ పూర్వకంగా విశ్లేషించండి. *20*

(b) తెలుగు భాషోద్యమాలను గురించి రాయండి. *20*

(c) భాషా ప్రమాణికతలోని సమస్యలను సోపపత్తికంగా వివేచించండి. *10*

Q3. (a) తెలుగు వాక్యంలోని రకాలను సోదాహరణంగా రాయండి. *20*

(b) నుడికారాల అనువాదంలోని సమస్యలను వివరించండి. *20*

(c) 'ఆంధ్ర'పద ప్రాచీనతను తెలపండి. *10*

Q4. (a) శాస్త్రసాంకేతిక పదనిర్మాణంలోని సమస్యలను తెలపండి. *20*

(b) తెలుగులోని మాండలికాలనుగురించి రాయండి. *20*

(c) తెలుగు పదజాలంలో ప్రాచీనతకు, ఆధునికతకు ఉన్న భేదసాదృశ్యాలను వివరించండి. *10*

Optional Province · optionalprovince.com

SECTION B

Q5. క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి. సమాధానం 150 పదాలకు మించరాదు : *10×5=50*

(a) నన్నయకు పూర్వమున్న సాహిత్యాన్ని గురించి రాయండి. *10*

(b) శివకవుల కాలంలో ద్విపదకున్న ప్రాముఖ్యాన్ని తెలపండి. *10*

(c) ఆంధ్రమహాభారత రచనకున్న చారిత్రక నేపథ్యాన్ని వివరించండి. *10*

(d) ఎర్రన రచనలను, సాహిత్య పరిణామంలో వాటి పాత్రను విశ్లేషించండి. *10*

(e) నాచన సోముని నవీన కవితా దృక్పథాన్ని వివరించండి. *10*

Q6. (a) తిక్కన భారతాంధ్రీకరణ విధానాన్ని రాయండి. *20*

(b) శ్రీనాథుని రచనలను పరిచయం చేయండి. *20*

(c) తెలుగు సాహిత్యంలో భక్తికవుల కృషిని వివేచించండి. *10*

Q7. (a) ప్రబంధ ప్రక్రియ వైశిష్ట్యాన్ని వివరించండి. *20*

(b) దక్షిణాంధ్రయుగంలోని రచయిత్రుల రచనలను విశ్లేషించండి. *20*

(c) జానపద సాహిత్యంలోని విశేషాంశాలను రాయండి. *10*

Q8. (a) తెలుగులో చారిత్రక నవలలకున్న ప్రాధాన్యాన్ని విశ్లేషించండి. *20*

(b) తెలుగు కవిత్వంలోని వివిధ ధోరణాలను వివరించండి. *20*

(c) దళిత, స్త్రీవాద సాహిత్యావిర్భావాన్ని తెలపండి. *10*

Optional Province · optionalprovince.com